ప్రజాశక్తి
బుధవారం 27 సెప్టెంబర్ 2023

చిరుధాన్యాల వంటలతో ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్స్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ గౌతమి

ఈ బిడ్‌పై కదలిక

- అన్వేషణ చేపట్టిన సిఐడి
- ఆదాయం పేరుతో పెద్ద ఎత్తున టోకరా
- 2021లో ఉమ్మడి జిల్లాలో కోట్లలో మోసం

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

ఈ-బిడ్ మోసంపై కదలిక మొదలైంది. ఈ పేరుతో 2021లో పెద్దఎత్తున వందల కోట్ల రూపాయలు మోసం చేసిన విషయం తెలిసిందే. దీనిపై విచారణను సిఐడి వేగవంతం చేసినట్టు సమాచారం. డబ్బుల లావాదేవీలపై పూర్తి స్థాయి విచారణను కొనసాగిస్తోంది. ఎక్కడికెక్కడికి డబ్బులు బదిలీ అయ్యాయన్న దానిపై నిఘా పెట్టారు. దీనికై దేశంలోని వివిధ ప్రాంతాల్లో అన్వేషణ మొదలుపెట్టింది. దీంతో ఈ కేసులో కదలిక వచ్చినట్టు కనిపిస్తోంది.

లక్షకు రూ.30 వేలు ఆదాయమని నమ్మబలికి

లక్షకు రూ.30 వేలు ఆదాయం వస్తుందని నమ్మబలికి వందల కోట్లలో డబ్బులు వసూలు చేసి బోర్డును ఈ బిడ్ సంస్థ తిప్పేసింది. 2021వ సంవత్సరంలో ఈ రకమైన మోసం జరిగింది. ఆదాయం ఎక్కువగా వస్తుందని ఆశించి పెద్దమొత్తంలో డబ్బులను ఆ సంస్థ ప్రతినిధులకు చెల్లించారు. బయట అప్పులు చేసి మరీ పెట్టుబడి పెట్టారు. ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా ఇందులో పెట్టుబడులు పెట్టారు. ఒక్క ధర్మవరం ప్రాంతంలోనే కొట్లాది రూపాయలు ఇందులో పెట్టారు. ధర్మవరంతో పాటు అనంతపురం నగరంలోనూ ఉద్యోగులు, వ్యాపారులు పెట్టుబడులు పెట్టారు. ఈ రకంగా పెట్టుబడులు పెట్టిన వారిలో పోలీసు సిబ్బంది కూడా ఉన్నట్టు అప్పట్లో ప్రచారం జరిగింది. పెద్ద ఎత్తున పెట్టుబడులు సేకరించిన ఆ సంస్థ బోర్డు తిప్పేసింది. దీంతో బాధితులు పోలీసులను ఆశ్రయించారు. ధర్మవరం, అనంతపురం ప్రాంతాల్లో బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇంత పెద్ద ఎత్తున ఆర్థిక పరమైన మోసం జరగడం అప్పట్లో పెద్ద చర్చనీయాంశం అయ్యింది. వందల కోట్లు ఇందులో ఉండటంతో కేసును సిఐడికి బదిలీ చేశారు. అప్పటి నుంచి ఈ కేసు విచారణ కొనసాగుతున్నప్పటికీ అంత వేగంగా ముందుకు సాగలేదు.

విచారణ వేగంతం

విచారణ ప్రస్తుతం వేగవంతమైనట్టు కనిపిస్తోంది. సిఐడి అధికారులు దేశంలో వివిధ ప్రాంతాలకు విచారణ నిమిత్తం వెళ్లారు. నాగపూర్, ఢిల్లీ, పుణేల్లో కార్యాలయాలకు వెళ్లారు. అక్కడ కార్యాలయాలున్నట్టు అప్పట్లో సమాచారం ఉండటంతో వివరాల సేకరించేందుకు సిఐడి బృందాలు వెళ్లినట్టు సమాచారం. అక్కడి నుంచి బ్యాంకు ఖాతాలు ఆపరేట్ చేసినట్టు తెలియడంతో, ఆ వివరాలను సేకరిస్తున్నారు. ఏ ఖాతాలో నుంచి ఎక్కడికి డబ్బులు మారాయన్న వివరాలు సేకరిస్తున్నట్టు తెలుస్తోంది. ఇది తేలాక అసలు నిందితులపై చర్యలుండే అవకాశాలున్నట్టు తెలుస్తోంది.

బాధితులకు ఊరట లభించేనా ?

తక్కువ సమయంలో లాభాలు వస్తాయన్న ఆశతో పెద్ద సంఖ్యలో డబ్బులు పెట్టుబడిగా పెట్టారు. అప్పులు చేసి మరీ పెట్టారు. పెద్ద మొత్తంలో నష్టపోయిన బాధితులు రెండేళ్లుగా ఎదురు చూస్తున్నారు. ఆర్థికపరమైన నేరం కావడంతో విచారణ అనుకున్నంత వేగంగా సాగడం లేదు. సిఐడికి ఇచ్చినా విచారణ నెమ్మదిగా సాగుతూ వచ్చింది. ఇప్పుడిప్పుడూ దాని లోతుల్లోకి సిఐడి దిగుతుండటంతో పూర్తి స్థాయి డొంక కదిలితే కేసులో కదలిక వచ్చే అవకాశముంది. వచ్చి డబ్బులు కొంత వరకైనా బాధితులకు అందుతుందా అని ఎదురు చూస్తున్నారు. ఒకవేళ రివకరీ కొంత వరకైనా బాధితులకు ఎంతో ఊరట లభించే అవకాశముంది.

మెరుగైన జీవన శైలిని అలవర్చుకుందాం

చిరుధాన్యాల వినియోగాన్ని పెంచాలి : కలెక్టర్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన జీవన శైలిని అలవర్చుకోవాలని కలెక్టర్ ఎం.గౌతమి పేర్కొన్నారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో మహిళాభివద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ మాసోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండేందుకు సమయం కేటాయించాలన్నారు. అందరికీ పోషకాహారం అందేలా చూడాలని, ఆరోగ్యకరమైన, ప్రకాశవంతమైన ఆంధ్రప్రదేశ్, భారతదేశం కోసం ముందుకు నడవాలన్నారు. జిల్లాలో చిరుధాన్యాల సాగుకు నేల అనువుగా ఉందన్నారు. ఈ భూమిలో ఎన్నో పోషక విలువలు దాగి ఉన్నాయన్నారు. రైతులు చిరుధాన్యాలు సాగు చేసేలా చైతన్యవంతం చేయాలన్నారు. పోషకాహారం, దాని ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించాలన్నారు. పౌష్టికాహారం వల్ల కలిగే ప్రయోజనాల గురించి అంగన్వాడీ స్థాయిలో గర్భిణులు, బాలింతలకు, మహిళలకు అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా బాల్య వివాహాలు అరకట్టేందుకు ప్రతి ఒక్కరూ కషి చేయాలన్నారు. అనంతరం గర్భిణులకు సామూహిక సీమంతాల కార్యక్రమం నిర్వహించారు. కషి విజ్ఞాన కేంద్రం నుంచి తీసుకొచ్చిన వివిధ పోషకాహారం న్యూట్రిషన్ ప్లాంట్స్‌ను పంపిణీ చేశారు. అంగన్వాడీ కార్యకర్తలు చిరుధాన్యాల వంటలతో ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్స్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పీడీ శ్రీదేవి, సోషల్ వెల్ఫేర్ జెడి మధుసూదన్ రావు, బీసీ వెల్ఫేర్ డిడి కుష్బు కొఠారి, డిటిడబ్ల్యూఒ అన్నాదొర, మెప్మా పీడీ విజయలక్ష్మి, వ్యవసాయ శాఖ ఏడిఏ శైలజ, కషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త సుధారాణి, సాయి ట్రస్ట్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి విజయ సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసు సంక్షేమానికి ప్రాధాన్యత

జిల్లా ఎస్పీ కెకెఎన్.అన్బురాజన్

పోలీసు సిబ్బందితో మాట్లాడుతున్న ఎస్పీ అన్బురాజన్

ప్రజాశక్తి-అనంతపురం క్రైం

జిల్లా పోలీసు సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యతను ఇస్తున్నామని ఎస్పీ కెకెఎన్ అన్బురాజన్ స్పష్టం చేశారు. మంగళవారం స్థానిక పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో ఆయన పోలీస్ వెల్ఫేర్ కమిటీలతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో పోలీసు, వారి కుటుంబాల కోసం ప్రస్తుతం ఎలాంటి సంక్షేమ చర్యలు అమలవుతున్నాయన్న విషయాలపై సమీక్షించారు. వీటిని కొనసాగించడంతో పాటు మరిన్ని కొత్త సంక్షేమ చర్యలు అమలు చేయాలని సూచించారు. ప్రధానంగా పోలీసు సిబ్బంది ఆరోగ్యంపై దష్టి పెట్టాలన్నారు. సబ్సిడీ ధరలతో సరుకులు అందజేసే పోలీసు క్యాంటీన్‌లో హోంగార్డుల నుండి అధికారుల వరకు వారి ఖాతాల్లో నగదు లేకపోయినప్పటికీ రూ.5 నుంచి 10 వేల వరకు సరుకులు ఇచ్చి తరువాత జీతంలో తీసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీసు స్టేషన్లలో మరుగుదొడ్లు ఇతర సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలన్నారు. గార్డు సిబ్బందికి తాగునీరు తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. క్షేత్రస్థాయిలో సిబ్బందికి ఏవైనా సమస్యలుంటే పోలీసు వెల్ఫేర్ కమిటీ తన దష్టికి తీసుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఆర్ విజయభాస్కర్ రెడ్డి, ఎం.హనుమంతు

కరువు మండలాలుగా ప్రకటించండి

వినతిపత్రం అందజేస్తున్న రైతుసంఘం నాయకులు

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

జిల్లాలో కరువు ఏర్పడిన దృష్ట్యా కరువు మండలాలుగా ప్రకటించి రైతుల బ్యాంక్ అప్పులన్నీ మాఫీ చేసి సహాయక చర్యలు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.చంద్రశేఖర్‌రెడ్డి, ఎపి కౌలు రైతుసంఘం జిల్లా కార్యదర్శి ఎం.బాలరంగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం రైతు సంఘం ఆధ్వర్యంలో అనంతపురం డిప్యూటీ తహశీల్దార్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో 2023 ఖరీఫ్‌లో తీవ్రమైన దుర్భిక్ష పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. వర్షాభావంతో రైతులు, కూలీలు ఇబ్బందులు పడతున్నారని తెలిపారు. జిల్లాలో సాధారణ సాగు 9.15 ఎకరాలు అయితే, 6.22 లక్షల ఎకరాలలో మాత్రమే పంటలు సాగు చేశారని తెలిపారు. 35.7 శాతం తక్కువ వర్షపాతం నమోదు అయ్యిందన్నారు. ప్రధాన పంటలు పూర్తిగా నష్టపోయారని తెలిపారు. ప్రస్తుతం కరువు పరిస్థితుల్లో పంట రుణాలన్నింటినీ మాఫీ చేయాలన్నారు. పంటలు సాగు చేసి నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50 వేలు ఇవ్వాలన్నారు. విత్తనం వేయని రైతులకు ఎకరాకు రూ.30 వేలు ఇవ్వాలన్నారు. వ్యవసాయ కార్మికులకు ఉపాధి కోసం ప్రతి కుటుంబానికీ రూ.25 వేలు ఆర్థిక సాయం చేయాలని కోరారు. ఉపాధి హామీ పనులు వందరోజులు కల్పించాలన్నారు. కౌలు రైతులకూ నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు టి.రామాంజినేయులు, వన్నూరప్ప, పుష్పరాజ్ పాల్గొన్నారు.

బిల్లు అమలుకు జాప్యం ఎందుకు..?

- 2024లోనే మహిళా రిజర్వేషన్‌ను అమలు చేయాలి
- ఐద్వా ఆధ్వర్యంలో సంతకాల సేకరణ

సంతకాలను సేకరిస్తున్న ఐద్వా నాయకులు

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

మహిళలకు చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్‌ను 2024 సంవత్సరం నుంచే అమలు చేయాలని ఐద్వా రాష్ట్ర కోశాధికారి వి.సావిత్రి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో కెఎస్ఆర్ బాలికల పాఠశాల ఎదుట సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఐద్వా నగర కార్యదర్శి చంద్రిక అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి రిటైర్డ్ బిఎస్ఎన్ఎల్ ఉద్యోగి రమాదేవి, రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ గోవిందరాజులు, డాక్టర్ ప్రసూన, ఐద్వా రాష్ట్ర కోశాధికారి వి.సావిత్రి, మున్సిపల్ ఉద్యోగులు, కార్మికుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు నాగభూషణ, జిల్లా అధ్యక్షులు ఎటిఎం.నాగరాజు హాజరై సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ మహిళలకు చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ భారత ప్రభుత్వం చట్టం చేయడాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. అయితే దీనిని త్వరగా అమలు చేస్తే ఉపయోగంగా ఉంటుందన్నారు. రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ గోవిందరాజులు మాట్లాడుతూ 76 ఏళ్ల స్వాతంత్ర్యం తరువాత మహిళలకు చట్టం రావడం హర్షణీయం అన్నారు. జెవివి నాయకురాలు డాక్టర్ ప్రసూన మాట్లాడుతూ 2024 నుంచి మహిళా రిజర్వేషన్ అమలు చేయాలన్నారు. రాబోయే ఎన్నికల కోసం కాకుండా ఇప్పటి నుంచే దీనిని అమలు చేయాలన్నారు. ఐద్వా రాష్ట్ర కోశాధికారి సావిత్రి మాట్లాడుతూ రిజర్వేషన్ కోసం మహిళా లోకం చేసిన పోరాట ఫలితంగా రిజర్వేషన్ కల్పిస్తూ మోదీ ప్రభుత్వం బిల్లు ఆమోదించారని తెలిపారు. 2029లో మహిళా రిజర్వేషన్ అమలులోకి వస్తుందని చెప్పడం సరికాదన్నారు. గతంలో కూడా ప్రభుత్వాలు పార్లమెంట్‌లో బిల్లు పెట్టి అమలు కానీ దుస్థితిని చూశామన్నారు. కావున 2024 నుంచే చట్ట సభల్లో మహిళలకు రిజర్వేషన్ కల్పించాలన్నారు. ఐద్వా ఆధ్వర్యంలో 26వ తేది నుంచి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అక్టోబర్ 5వ తేదీన ఢిల్లీలో మహాధర్నా నిర్వహించి, సంతకాలను కేంద్రానికి అందజేయనున్నట్లు తెలిపారు. అక్టోబర్ 2వ తేదిన అనంతపురం నుంచి ఐద్వా నేతలు ఢిల్లీ మహాధర్నాకు వెళుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి రాజేశ్వరి, జిల్లా ఉపాధ్యక్షురాలు రామాంజినమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పరిటాల సునీత దీక్ష భగ్నం

- అరెస్టు చేసి ఆసుపత్రికి తరలింపు
- పోలీసులు, ప్రభుత్వ తీరుపై ఆగ్రహం

పరిటాల సునీతను బలవంతంగా అరెస్టు చేస్తున్న పోలీసులు

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అరెస్టును నిరసిస్తూ మాజీ మంత్రి పరిటాల సునీత అనంతపురంలో చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షను పోలీసులు భగ్నం చేశారు. ఒక్క రోజు కూడా గడవక ముందే పోలీసులు అరెస్టు చేయడాన్ని ఆ పార్టీ నాయకులు ఖండించారు. చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసనగా సోమవారం నాడు అనంతపురం నగరం రూరల్ ప్రాంతంలోని జొన్నాఐరన్ మార్టు వద్ద నిరవధిక నిరాహారదీక్షకు పరిటాల సునీత కూర్చొన్నారు. మంగళవారం ఉదయాన్నే ఏడు గంటల సమయానికి పోలీసులు అక్కడికి చేరుకుని అరెస్టు చేసేందుకు ప్రయత్నించారు. దీన్ని పరిటాల సునీత, ఆమెకు మద్దతుగా కూర్చొన్న మహిళలు అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీక్షకు కూర్చొని 24 గంటలు కూడా గడవ ముందే పోలీసులు తనను అరెస్టు చేయడం ఏమిటని పోలీసులను సునీత నిలదీశారు. అరెస్టు చేస్తే తన మెడలోనున్న నల్ల టవల్‌తో గొంతుకు బింగించుకుంటానని బెదిరించారు. కొద్దిసేపు వెనక్కు తగ్గిన పోలీసులు తరువాత మెడలోని టవల్‌ను తొలగించి ఆమెను అరెస్టు చేసి అనంతపురం సర్వజన ఆసుపత్రికి తరలించారు. ఈ సమయంలో పోలీసులు, టిడిపి కార్యకర్తలకు మధ్య కొంతసేపు తోపులాట జరిగింది. తోపులాట నడమునే వాహనంలో ఆసుపత్రికి తరలించి వైద్యులు పరీక్షలు నిర్వహించారు. అనంతరం సునీత డిశ్చార్జి అయ్యి ఇంటికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ తీరును ఆమె ఎండగట్టారు. ఎటువంటి తప్పు చేయకున్నా తమ నాయకుడు చంద్రబాబును అరెస్టు చేసారని మండిపడ్డారు. దీనికి నిరసనగా దీక్షలు చేస్తే ప్రజల నుంచి వస్తున్న మద్దతును చూసి వైసిపి ప్రభుత్వం తట్టుకోలేక అరెస్టులు చేస్తోందని విమర్శించారు. ఇప్పటికే వైసిపి ప్రభుత్వం ప్రజల విశ్వాసం కోల్పోయిందని, చంద్రబాబు అరెస్టుతో ఆ పార్టీ మరింత దిగజారిందన్నారు. మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు, పల్లె రఘునాథరెడ్డి, సత్యసాయి జిల్లా టిడిపి జిల్లా అధ్యక్షులు బికె.పార్థసారధి ఆమెను పరామర్శించారు. టిడిపి నాయకులు శాంతియుతంగా దీక్షలు చేపట్టినా ప్రభుత్వం ఓర్చుకోలేకపోతోందన్నారు. పోలీసులను ఉపయోగించి అరెస్టులు చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

అన్ని సౌకర్యాలతో నూతన మార్కెట్



టెండర్లను తెరుస్తున్న కమిషనర్ మల్లికార్జున

ప్రజాశక్తి-గుంతకల్లు

పట్టణంలోని పాత గుత్తిరోడ్డులో ఉన్న కూరగాయల మార్కెట్టు స్థానంలో ప్రజల సౌకర్యార్థం మెరుగైన వసతులతో నూతనంగా నిర్మించనున్న మార్కెట్‌కు చెందిన టెండర్ల షీల్డ్‌కవర్లను మున్సిపల్ కమిషనర్ వి.మల్లికార్జున, మున్సిపల్ ఇంజనీరు గురప్ప యాదవ్ మంగళవారం గుత్తేదారులు సమక్షంలో తెరిచారు. ఇందులో భాగంగా నూతన కూరగాయల మార్కెట్టు నిర్మాణం కోసం అవసరమైన (డిపిఆర్) డీటెయిల్డ్ ప్రాజెక్టు రిపోర్టుకు చెందిన పత్రాలను పరిశీలించారు. ఈ పనులకు తిరుపతికి చెందిన సెవెన్ హిల్స్ ఇంజినీరింగ్ వారు 0.65 శాతానికి టెండర్ కోడ్ చేయగా గుంతకల్లుకు చెందిన సిండికేట్ కన్స్‌స్ట్రక్షన్ వారు 0.98 శాతానికి కోడ్ చేశారు. అయితే ఇద్దరూ జీఎస్టీతోపాటు వారివారి శాతాన్ని కోడ్ చేశారు. ఆయా పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి, మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులకు తెలియజేసి ఎవరికి పనులను అప్పగించేది తదుపరి తెలియజేస్తామని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఈ1 గుమస్తా భారత్, తదితరులు పాల్గొన్నారు.

వింత వ్యాధితో చనిపోతున్న పశువులు

పట్టించుకోని పశు వైద్యసిబ్బంది - ఆందోళనలో పాడి రైతులు

వింత వ్యాధితో మృతిచెందిన ఆవులు

ప్రజాశక్తి పుట్లూరు

మండల పరిధిలోని వెలుట్ల గ్రామంలో పది రోజుల నుంచి వింత వ్యాధితో మృత్యువాత పడుతున్నాయి. ఇప్పటి వరకూ సుమారు 40 ఆవులు చనిపోయినట్లు పాడి రైతులు వాపోతున్నారు. వీటిలో వెంకటరాముడి చెందిన ఆవులు 5, రామయ్యవి 2, శ్రీరాములు, వోలుపతి, రామయ్య, తదితరుల ఆవులు చనిపోయినట్లు గ్రామస్తులు తెలిపారు. ఇన్ని పశువులు చనిపోతున్నా పశు వైద్యసిబ్బంది పట్టించుకున్న పాపాన పోలేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. వెల్లుట్ల గ్రామంలో సుమారు వెయ్యి ఆవులు ఉన్నాయి. రెండు రోజుల క్రితం వెంకటరామునికి చెందిన అవును పశువైద్య సిబ్బంది 1962 అంబులెన్స్ వాహనంలో తాడిపత్రి తీసుకువెళ్లి వైద్య పరీక్షలు చేయించి ఇంటికి తీసుకొచ్చారు. అయితే మరుసటి రోజే ఆవు మృతి చెందింది. మంగళవారం కూడా గోపాల్‌కు చెందిన ఆవును అంబులెన్స్‌లో వైద్యపరీక్షలకు తీసుకెళ్లారు. పరీక్షలకు తీసుకెళ్లడం తప్ప ఆవులు ఎందుకు చనిపోతున్నాయి.. ఏ వ్యాధి సోకింది అనే విషయాలను తమకు చెప్పడం లేదని రైతులు వాపోతున్నారు. ఇంత జరుగుతున్నా పశు వైద్యాధికారి గ్రామానికి రాకపోవడం బాధాకరమని అంటున్నారు. ఇదే విషయమై కొందరు రైతులు గ్రామానికి ఇన్‌ఛార్జి పశు వైద్యాధికారిణిగా ఉన్న నాగసువర్ణను అడగ్గా తాను ఇన్‌ఛార్జి డాక్టర్‌ను మాత్రమే అని నిర్లక్ష్యంగా సమాధానం చెబుతోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎంత ఇన్‌ఛార్జి డాక్టర్ అయినా పదుల సంఖ్యలో పశువులు చనిపోతున్నా ఎందుకు రాలేకపోతున్నారని వాపోతున్నారు. చేసేది లేక కొంతమంది రైతులు ప్రయివేటు వైద్యులను ఆశ్రయిస్తున్నారు. ఫలితంగా వేలకు వేలు డబ్బు వెచ్చించాల్సి వస్తోంది. ఈ విషయంపై పశువైద్యాధికారి నాగ సువర్ణను వివరణ కోరగా తనకు ఆవులు చనిపోయిన విషయం తెలియదని చెప్పారు. 40 పశువులు చనిపోయాయని గ్రామస్తులు చెబుతున్నట్లు చెప్పగా అబద్ధమని కొట్టిపారేశారు. తాను ఇక్కడ ఇన్‌ఛార్జి డాక్టర్‌గా మాత్రమే పని చేస్తున్నానని ఇవన్నీ తెలియని చెప్పారు. అంతేగాకుండా రోగాలు వచ్చినప్పుడు పశువులను జాగ్రత్తగా చూసుకోవాలేగానీ, కొండల్లోకి మందల మందలు వెళితే రోగాలు రాకుండా ఉంటాయా.. అని ఎద్దేవా చేయడం కొసమెరుపు..

రద్దీని బట్టి బస్సులను కుదించుకోవాలి

ఆర్టీసీ రీజినల్ మేనేజర్ సుమంత్ ఆర్ ఆధోని

ప్రజాశక్తి-అనంతపురం

రాబోవు దసరా పండగ సమయంలో ప్రయాణికుల రద్దీని బట్టి బస్సు సర్వీసులను జత పరచడం, కుదించుకోవడం చేయాలని ఆర్టీసీ రీజినల్ మేనేజర్ సుమంత్ ఆర్ ఆధోని సూచించారు. మంగళవారం నగరంలోని రీజినల్ మేనేజర్ కార్యాలయంలో జిల్లాలోని డిపో మేనేజర్లు, డిపో ట్రాఫిక్ ఇన్‌ఛార్జిలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రద్దీ సమయంలో ఏ ప్రయాణికునికీ ఇబ్బంది తలెత్తకుండా ఆదాయం గడించాలని సూచించారు. ఈ సమావేశంలో డిప్యూటీ సిటిఎం రమేష్‌బాబు, డిప్యూటీ సిఎంఇ మోహన్‌కుమార్, డిపో మేనేజర్లు నాగభూపాల్, శంకర్, రామచంద్ర, సురేష్‌కుమార్, నారాయణస్వామి, ట్రాఫిక్ ఇన్‌ఛార్జిలు వినయ్‌కుమార్, రమణమ్మ, ప్రసాద్, ఆర్ఎం ఆఫీస్ ఎస్‌టిఐ నాగర్జున, ఎఎంఎఫ్ సాయిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్టీసీ రీజినల్ మేనేజర్ సుమంత్ ఆర్ ఆధోని

విద్యార్థులు ఉద్యోగాలు సృష్టించే స్థాయికి ఎదగాలి

జెఎన్‌టియు విసి రంగజనార్ధన

మాట్లాడుతున్న జెఎన్‌టియు విసి రంగజనార్ధన

ప్రజాశక్తి-అనంతపురం

జెఎన్‌టియు పరిధిలో విద్యను అభ్యశించే విద్యార్థులు ఉద్యోగాలు కోసం ఎదురు చూడకుండా ఉద్యోగాలు సృష్టించే ఆలోచనలతో ముందుకెళ్లాలని ఉపకులపతి రంగజనార్దన పిలుపునిచ్చారు. ప్రిన్సిపాల్ ఎస్‌వి.సత్యనారాయణ అధ్యక్షతన మంగళవారం స్థానిక జెఎన్‌టియు ఇంజినీరింగ్ కళాశాల ఆడిటోరియంలో 2023-24లో బిటెక్ మొదటి విద్యను అభ్యశించే విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనంత జెఎన్‌టియులో చదువుకున్న విద్యార్థులు ఉన్నత స్థానాల్లో ఉన్నారన్నారు. మీరు కూడా బాగా చదువుకుని ఉన్నత స్థానాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. ఇకపోతే జాతీయ విద్యావిధానం-2020కి అనుగుణంగా జెఎన్‌టియు విద్యాబోధన, సిలబస్‌లో మార్పులు చేశామన్నారు. దేశవ్యాప్తంగా ఇంజినీరింగ్ కోర్సుకు ఎంతో విశిష్టమైన ప్రాధాన్యత ఉన్న నేపథ్యంలో అందుకు తగ్గట్టుగా నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలన్నారు. రెక్టార్ ఎం.విజయకుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ఇంజినీరింగ్ చదివే సమయం చాలా విలువైందన్నారు. ఎప్పటికప్పుడు కొత్త విషయాల మీద పరిశోధనలు చేస్తూ తమ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ముఖ్యంగా కోడింగ్ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్‌పైన దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ సి.శశిధర్, కోఆర్డినేటర్ టి.బాల నరసయ్య, సీనియర్ ఆచార్యులు హెచ్.సుదర్శనరావు, కె.బి.చంద్రశేఖర్, యూనివర్సిటీ డైరెక్టర్లు ఇ.కేశవరెడ్డి, పి.సుజాత, జి.వి.సుబ్బారెడ్డి, ఆర్.పద్మ సువర్ణ, వి.బి.చిత్ర, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఇ.అరుణకాంతి, వివిధ విభాగాల అధిపతులు ఎస్.చంద్రమోహన్‌రెడ్డి, ఆర్.భువనవిజయ, ఎం.రామశేఖర్‌రెడ్డి, కె.ఎఫ్.భారతి, బి.దిలీప్‌కుమార్, కె.కళ్యాణి రాధా, బి.అజిత, బోధనా సిబ్బంది కె.మాధవి, డి.విష్ణువర్ధన్, ఎ.పి.శివకుమార్, జి.మమత, అరుణ, శారద, స్పోర్ట్స్ సెక్రటరీ బి.జోజిరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

వాల్టా చట్టానికి తూట్లు..

స్పందించని అధికారులు

వాల్టా చట్టానికి విరుద్ధంగా వేసిన బోరు

ప్రజాశక్తి-బుక్కరాయసముద్రం

మండలంలోని పలు గ్రామాల్లో వాల్టా చట్టానికి తూట్లు పొడుస్తున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడన్న విమర్శలు వినిపిస్తున్నాయి. వాల్టా చట్టాన్ని పర్యవేక్షించాల్సిన అధికారులు నిమ్మకుండి పోయారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. చాలామంది రైతులు తమ పొలాల్లో బోర్లు వేయించుకుని వస్తున్న అరకొర నీటితోనే పంటలను కాపాడుకుంటూ వస్తున్నారు. అయితే ఇదే సమయంలో మరికొంతమంది రైతులు వాల్టా చట్టానికి విరుద్ధంగా బోరు ఉన్నచోటే మరో బోరు వేసి ఇబ్బందులకు గురి చేస్తున్నారు. అంతేగాకుండా గొడవలు పడుతూ.. ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటీవల కాలంలోనే దయ్యాలకుంటపల్లి గ్రామంలో బోరు వేయించుకున్న ఓ రైతు తక్కువ నీటితోనే తన పంటలను కాపాడుకుంటున్నాడు. అదే సమయంలో పక్కన ఉన్న మరో రైతు బోరుబాయికి కేవలం 54 అడుగుల దూరంలోనే బోరు వేశాడు. దీంతో మందు బోరు వేసిన రైతుకు నీరు తక్కువైంది. దీంతో రైతు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. ఇలా మండలవ్యాప్తంగా పలువురు రైతులు వాల్టా చట్టంపై అవగాహన లేకపోవడం వల్ల బోర్లు వేయడంతో ఆర్థికంగా చితికిపోతున్నారు. దీనికితోడు గొడవలు పడుతూ ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వాల్టా చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసి రైతులు ఇబ్బంది పడకుండా చూడాలని మండల రైతులు కోరుతున్నారు.

శాసనమండలి ప్రివేలేజ్ కమిటీ చైర్మన్‌గా ఎమ్మెల్సీ శివరామిరెడ్డి

ప్రజాశక్తి-ఉరవకొండ

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి ప్రేవిలేజ్ కమిటీ చైర్మన్‌గా ఉమ్మడి అనంతపురం జిల్లా శాసన మండలి సభ్యులు వై.శివరామిరెడ్డి నియమితులయ్యారు. 2023-24 సంవత్సరానికి శాసన మండలి చైర్మన్ మంగళవారం వివిధ కమిటీలను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వుల్లో జిల్లాకు చెందిన సీనియర్ నాయకులు, ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డిని అధికారాల కమిటీ (ప్రేవిలేజ్ కమిటీ) చైర్మన్‌గా నియమించారు. తనను ఎంపిక చేసినందుకు సిఎం జగన్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

లక్ష్యాన్ని నిర్ధేశించుకుని ముందడుగు వేయాలి

విద్యార్థినికి సివిల్స్ పుస్తకాన్ని అందజేస్తున్న జెఎన్‌టియు ఉపకులపతి రంగజనార్ధన

ప్రజాశక్తి-అనంతపురం

విద్యార్థులు లక్ష్యాన్ని నిర్ధేశించుకుని కార్యాసాధనకు ముందడుగు వేయాలని జెఎన్‌టియు ఉపకులపతి రంగజనార్ధన పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక జెఎన్‌టియు ఇంజినీరింగ్ కళాశాల మెకానిక్ సెమినార్ హాలులో 'సివిల్ సర్వీస్ పౌండేషన్ ప్రోగ్రాం' అనే అంశంపై ప్లంజరీ పౌండేషన్ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.వి.సత్యనారాయణ అధ్యక్షతన సెమినార్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలోని విద్యార్థులకు సివిల్ సర్వీసెస్ సంబంధించిన కోచింగ్ ఇవ్వడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ఎం.విజయకుమార్, పూర్వ విద్యార్థి ప్లంజరీ శంకరనారాయణ, అల్యూమినీ డైరెక్టర్ పి.సుజాత, వి.శంకర్, వైస్ ప్రిన్సిపాల్ ఇ.అరుణకాంతి, ఎ.పి.శివకుమార్, మెకానికల్ విభాగాధిపతి కె.కళ్యాణి రాధా, విద్యార్థులు పాల్గొన్నారు.

In the Court of the Prl. Junior Civil Judge, Anantapuramu.
O.S. No: 597/2020

Between:-
State Bank of India Rep.by its Branch Manager, Kalluru Branch ...Plaintiff
And
Mala Nagamuni (died by his L.Rs)
Mala Narayanamma and Others ...Defendants

Notice to Defendant No: 2,3,5 and 6

D2:Mala Narayanamma W/o Late Mala Nagamuni
D3:Mala Nagendra S/o. Late Mala Nagamuni
D5:Mala Kullayappa S/o. Late Mala Nagamuni All are R/at Koppalakonda Village, Garladinne Mandal, Anantapuramu Dist.
D6:Ganga Devi W/o. Ramu R/at Katrimala Village, Pamidi Mandal.

పై నెంబరు కేసులో ప్రతివాదులయిన మీ హాజరు నిమిత్తం 21-10-2023వ తేదీ ఉదయం 10-30 గం॥లకు వాయిదా వేసినారు. ఆరోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)

చిలమకూరి శ్రీనివాసులు, వాదిపరం వకీలు, అనంతపురము. సెల్: 9490122008

Before the Hon'ble Permanent Lok Adalat for Public Utility Services, ANANTHAPURAMU, AP.
Permanent Lokadalat Case No.40/ 2023

Between:
The Ananthapuram Co-operative Urban Bank Ltd. Rep.by Chief Executive Officer, D.No.10-446, Subhash Road Ananthapuram Town- 515001. (A.P) ...Applicant
And
1) Sri Gajula Vasu
2) Sri Ellipogula Gopal .... Respondents

Notice to R2

Sri Ellipogula Gopal, S/o Ellipogula Govindappa, aged 55 years, Hindu, R/o D.No.1-212, 1St Road, Neelima Theatre Back Side, ANANTHAPURAMU.

పై నెంబరు కేసులో రెండవ రెస్పాండెంట్ అయిన మీ హాజరు నిమిత్తం 19-10-2023 తేదీ ఉదయం 10.30 గం॥లకు వాయిదా వేసినారు. ఆరోజు మీరు స్వతహాగా గాని లేక వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై ఏమైనా ఆక్షేపణలు తెలుపుకొనవలెను

(కోర్టు ఉత్తర్వుల మేరకు)

బి.సత్యనారాయణ రెడ్డి, న్యాయవాది, అనంతపురము. సెల్: 98496 65596

Before the Hon'ble Permanent Lok Adalat for Public Utility Services, ANANTHAPURAMU, AP.
Permanent Lokadalat Case No.41/ 2023

Between:
The Ananthapuram Co-operative Urban Bank Ltd. Rep.by Chief Executive Officer, D.No.10-446, Subhash Road Ananthapuram Town- 515001. (A.P) ...Applicant
And
1) Sri Pamidi Shaikshavali
2) Sri P.Shakshavali
3) Sri Kanuthuri Mohammed Haneef... .... Respondents

Notice to R1

Sri Pamidi Shaikshavali S/o Pamidi Khaja Mohiddin, Aged 45 years, Muslim, Shoe Mart, R/o D.No.13/1/463, Mahatma Gandhi Colony Ananthapuram-515001. Mob.9885156719

పై నెంబరు కేసులో ఒకటవ రెస్పాండెంట్ అయిన మీ హాజరు నిమిత్తం 19-10-2023 తేదీ ఉదయం 10.30 గం॥లకు వాయిదా వేసినారు. ఆరోజు మీరు స్వతహాగా గాని లేక వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై ఏమైనా ఆక్షేపణలు తెలుపుకొనవలెను

(కోర్టు ఉత్తర్వుల మేరకు)

బి.సత్యనారాయణ రెడ్డి, న్యాయవాది, అనంతపురము. సెల్: 98496 65596

Before the Hon'ble Permanent Lok Adalat for Public Utility Services, ANANTHAPURAMU, AP.
Permanent Lokadalat Case No.3/ 2023

Between:
The Ananthapuram Co-operative Urban Bank Ltd. Rep.by Chief Executive Officer, D.No.10-446, Subhash Road Ananthapuram Town- 515001. (A.P) ...Applicant
And
1) Sri Chakali Ramesh
2) Sri Jonnagiri Annapurna .... Respondents

Notice to R1

Sri Chakali Ramesh, S/o Chakali Bheemanna, Aged 43 years, Hindu, Tea Cafe Business, R/o D.No.1-4-198, Ganganagar, ANANTHAPURAMU.

పై నెంబరు కేసులో ఒకటవ రెస్పాండెంట్ అయిన మీ హాజరు నిమిత్తం 19-10-2023 తేదీ ఉదయం 10.30 గం॥లకు వాయిదా వేసినారు. ఆరోజు మీరు స్వతహాగా గాని లేక వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై ఏమైనా ఆక్షేపణలు తెలుపుకొనవలెను

(కోర్టు ఉత్తర్వుల మేరకు)

బి.సత్యనారాయణ రెడ్డి, న్యాయవాది, అనంతపురము. సెల్: 98496 65596

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE: PENUKONDA
IA 470/2022 in OS 16/2018

Between:-
K.P. Jamidar ...Petitioner/Plaintiff
And
P.C. Venkata Reddy and Others ...Respondants/Defendants

Notice to Respondant No:3

R3- **Nagalakshmi, W/o. Subbi Reddy,** Age 40years, Hindu, Housewife, LIC Colony, Anantapur.

ఇందు మూలముగా మీకు తెలియచేయడం ఏమనగా పై నెంబరు దావాలోని 1వ ప్రతివాది P.C. వెంకటరెడ్డి చనిపోయినందున అతని వారసులైన మిమ్మల్ని పై దావా ప్రతివాదులుగా చేర్చమని IA No.470/2022 అర్జీని దాఖలు చేసినారు. సదరు విషయములై నీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల నీవు 29-9-2023వ తేది ఉదయం 10:30 గంటలకు పై కోర్టులో ఖుద్దున గానీ వకీలు ద్వారా గాని హాజరు అయి నీ వాదనలు తెలువుకొనవలెను. లేని యెడల నీ పరోక్షమందు సదరి అర్జీని తీర్మానం చేయుదురని యిందు మూలముగా నీకు తెలియచేయడం అయినది.

(By Order of the Court)

శ్రీ L. విశ్వనాథ్
అడ్వకేట్, పెనుకొండ.

In the Court of the Addl. Senior Civil Judge, Anantapuramu.
O.S. No: 145/2022

Between:-
Peddoddi Kishora Roy rep.by its GPA Holder i.e. Y.Ramaiah ...Plaintiff
Vs
Shaik Baba Fakruddin ...Defendant

Notice to Defendant

To,
Shaik Baba Fakruddin, S/o. S.Shukur Saheb, M.I.G. - 204, Housing Board Colony, Anantapuramu.

పై దావాలో ప్రతివాది హాజరు నిమిత్తము పై కోర్టువారు 30-10-2023వ తేదీన వాయిదా వేసియున్నారు. ఆ రోజు ఉదయం 10:30 గంటలకు ఖుద్దున గాని వకీలు ద్వారా గాని హాజరై ఆపేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానము చేయబడును.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)

D. Krishna Murthy,
Advocate, Anantapuramu.
Cell: 9440984302

వృద్ధాశ్రమంలో అన్నదానం

తాడిపత్రి : పట్టణంలోని శివకృష్ణసాయి వృద్ధాశ్రమంలో ఉమ్మడి గురు ప్రసాద్ సేవా ట్రస్టు ఆధ్వర్యంలో మంగళవారం అన్నదానం చేశారు. గుడిపాటి శెక్షావలి, నూర్జాహాన్ కుమారుడు గుడిపాటి మహమ్మద్ షబ్బీర్ పుట్టినరోజు సందర్భంగా అన్నదానం చేసినట్లు ట్రస్టు ఛైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అమృత, జితేంద్ర, అశ్విత, మోహన్‌రెడ్డి, దస్తగిరి పాల్గొన్నారు.

కుష్టువ్యాధిపై అవగాహన కల్పించాలి

అనంతపురం : కుష్టువ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించాలని కుష్టు వ్యాధి విభాగం జిల్లా అధికారి డాక్టర్ అనుపమ జేమ్స్ సూచించారు. మంగళవారం నగరంలోని జిల్లా, వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలో సిబ్బందితో నెలవారి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జేమ్స్ మాట్లాడుతూ ఈనెల 30 తేదీ నుంచి నిర్వహించనున్న జగనన్న ఆరోగ్య సురక్షలో భాగంగా విలేజ్ హెల్త్ క్లినిక్‌ల సిబ్బంది వెళ్లి కుష్టు వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కుష్టు వ్యాధి సోకిన ప్రాథమిక దశలో తెలుసుకుని చికిత్స చేయడం ద్వారా అంగవైకల్యాన్ని నివారించవచ్చున్నారు. ఈ సమావేశంలో డాక్టర్ అన్వర్‌బాషా, పారామెడికల్ అధికారి నాగన్న, హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ సత్యనారాయణ, డిప్యూటీ పారామెడికల్ అధికారి సూర్యప్రకాష్ పాల్గొన్నారు.

సబ్సిడీపై పప్పుశనగ పంపిణీ

అనంతపురం : జిల్లాలోని నల్లరేగడి నేలల్లో రబీలో రైతులు సాగు చేసేందుకు 40 శాతం రాయితీతో పప్పుశనగ విత్తనాలు పంపిణీ చేయనున్నట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి యు.ఉమామహేశ్వరమ్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE, GOOTY.
O.S. No: 173/2021

Between:-
A.Marenna ...Plaintiff
And
Kallamadi Chandra Sekhar Babu @ K.Chandra Sekhar Babu ...Defendant

Notice to Defendant

To,
Kallamadi Chandra Sekhar Babu @ K.Chandra Sekhar Babu S/o. Kallamadi Chennakesavulu @ K. Chennakesavulu, R/of Nagasamudram Village, Guntakal Mandal, Anantapuramu Dist.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం 03-10-2023వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)

T. ధనుంజయ, వాదిపరం వకీలు, అనంతపురము. సెల్: 9885896307

In the Court of the IIIrd Addl. Junior Civil Judge, (Excise Court) Anantapuramu.
O.S. No: 223/2023

Between:-
Mangala Anand ...Plaintiff
And
D.Masthan Vali and Others ...Defendants

Notice to Defendant No: 1,2,3,4 and 5

D1:D.Masthan Vali S/o. D.Lalu Sab, R/of D/No.17/217, Neeruganti Street, Oldtown, Anantapuramu.
D2:P.Kanakadurgaiah S/o. P.Hussanappa, R/of D/No.12-514-A, Sathyanarayanapeta, Guntakal Town.
D3:S.K.Mahaboob Basha S/o. S.K.Madar Sab, R/of D/No.19/180, Raninagar, Anantapuramu.
D4:S.Shashavali S/o. S.Chand Basha, R/of 7-286-A, Nandamuri Nagar, Kakkalapalli Colony, Anantapuramu.
D5:Ballari Shaiksha Vali S/o. B.Horun Rasheed, R/of D/No.25/162, Matti Mazeed Veedhi, Gandhi Road, Proddutur, Kadapa Dist.

పై నెంబరు కేసులో ప్రతివాదులయిన మీ హాజరు నిమిత్తం 16-10-2023వ తేదీ ఉదయం 10-30 గం॥లకు వాయిదా వేసినారు. ఆరోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)

బండారు విశ్వనాథ్, వాదిపరం వకీలు, అనంతపురము. సెల్: 9441012298

In the Court of the Addl. Senior Civil Judge, Anantapuramu.
I.A. No: 271/2022 in O.S. No: 18/2013

Between:-
L. Eswaraiah and Others ...Petitioners / Plaintiffs
and
Tadepalli Siva Prasad and Others ...Respondents/Defendants

Notice to Respondent No:7

R7: *V. Ananthamma W/o. V. Narasimha Murthy, Residing at 4th Road, Anantapuramu City.*

పై నెంబరు కేసులో 7వ ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం 06-10-2023వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆరోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారాగానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల పై కేసు మీ పరోక్షము తీర్మానించెదరు.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)

R. Jayarami Reddy
Advocate, Anantapuramu. Cell: 9440732395

Before the Permenent Lokadalat for Public Utility Services, Anantapuramu.
P.L.A.C. No.: 36/2021

Between:-
Canara Bank, Main Branch, Anantapuramu, Rep.by its Chief Manager ...Petitioner
and
Avadhanam Kasi Ratnam ...Respondent

Notice to Respondent

To,
Avadhanam Kasi Ratnam W/o. A.Srinivasulu, R/at D.No: 1-44, Ist Road, Anantapuramu Town

పై నెంబరు కేసులో రెస్పాండెంటు అయిన మీ హాజరు నిమిత్తం 17-10-2023వ తేది ఉదయం 10-30గం॥లకు వాయిదా వేసినారు. ఆరోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)

K. Ramesh Babu
Advocate, Anantapuramu. Cell: 9885315589

జిల్లాలో కరువు సహాయక చర్యలు చేపట్టాలి

సిపిఎం మండల కన్వీనర్ మధుసూదన్

సీనియర్ అసిస్టెంట్ వంశీకృష్ణకు వినతిపత్రం సమర్పిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-ఉరవకొండ

కరువు మండలాలుగా ప్రకటించడంతోపాటు కరువు సహాయక చర్యలు చేపట్టి రైతులను ఆదుకోవాలని సిపిఎం మండల కన్వీనర్ మధుసూదన్, జిల్లా కార్యవర్గ సభ్యులు రంగారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయంలో రైతుసంఘం ఆధ్వర్యంలో సీనియర్ అసిస్టెంట్ వంశీకృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉరవకొండను కరువు మండలంగా ప్రకటించడంతోపాటు రైతుల బ్యాంకు రుణాలు మాఫీ చేయాలన్నారు. అలాగే పంటలు సాగు చేసి నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50వేలు, సాగు చేయని రైతులకు ఎకరాకు రూ.30వేల చొప్పున ఆర్థికసాయం చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మికుల జీవనోపాధికి కుటుంబానికి రూ.25 వేల ఆర్థికసాయం, ఆత్మహత్యలు చేసుకున్న రైతు, కౌలు రైతు కుటుంబాలకు 10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, తెల్ల రేషన్‌కార్డు కలిగిన ప్రతి ఒక్కరికీ 14 రకాల నిత్యావసర సరుకులను చౌకధాన్య దుకాణాల ద్వారా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఇకపోతే రబీ సీజన్‌లో సాగు చేసేందుకు 90 శాతం సబ్సిడీతో రైతులకు పప్పుసెనగ విత్తనాలు పంపిణీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు సీనప్ప, వెంకటేశులు, మురళీ, రవి, సిద్ధప్ప, తదితరులు పాల్గొన్నారు.

'పది'లో వందశాతం ఉత్తీర్ణతే లక్ష్యం : డిఇఒ

పుస్తకాలను పరిశీలిస్తున్న డిఇఒ నాగరాజు

ప్రజాశక్తి-అనంతపురం సిటీ

పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా విద్యాశాఖాధికారి వి.నాగరాజు పిలుపునిచ్చారు. మంగళవారం రాప్తాడు మండలం హంపాపురం జిల్లా పరిషత్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో నిర్వహించిన కాంప్లెక్స్ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులపై అధ్యాపకులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ముఖ్యంగా నోట్ పుస్తకాలను సక్రమంగా దిద్దడంతోపాటు తప్పొప్పులపై సరైన సూచనలు ఇవ్వాలన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు చిత్తశుద్ధితో విధులు నిర్వహించి ప్రభుత్వం ఆశించిన విధంగా విద్యలో సత్ఫలితాలు తీసుకొచ్చేందుకు కృషి చేయాలన్నారు. అన్ని తరగతుల విద్యార్థులకు చక్కని బోధన అందించాలన్నారు. అనంతరం విద్యార్థుల పుస్తకాలను పరిశీలించారు. కేవలం మొక్కుబడిగా కాకుండా మనసుపెట్టి విద్యార్థుల నోటు పుస్తకాలను దిద్దాలన్నారు. పదవ తరగతి విద్యార్థులతో ముచ్చటించి పరీక్షల్లో అందరూ మంచి మార్కులు ఉత్తీర్ణులు కావాలన్నారు. ఈ కార్యక్రమాల్లో రాప్తాడు జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు నరసింహులు, సమగ్ర శిక్ష అసిస్టెంట్ సిఎంఒ గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛతపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలి

కార్యక్రమంలో మాట్లాడుతున్న అధికారులు

ప్రజాశక్తి-రాయదుర్గం

స్వచ్ఛతపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని శానిటరీ ఇన్స్‌పెక్టర్ జగదీష్ సూచించారు. స్వచ్ఛ భారత్-స్వచ్ఛ రాయదుర్గం కార్యక్రమంలో భాగంగా మంగళవారం బాలగంగాధర తిలక్ పాఠశాలలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ పోరాళుశిల్ప, కమిషనర్ వి.దివాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో 'స్వచ్ఛతా హీ సేవ'లో భాగంగా తడి చెత్త, పొడిచెత్తపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ పరిశుభ్రత అందరి బాధ్యత అన్నారు. కావున పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రజలందరూ తమవంతు బాధ్యతగా తమ ఇంటి చుట్టుపక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. సీజనల్ వ్యాధులు రాకుండా ఆరోగ్యమైన జీవనం సాగించాలన్నారు. ముఖ్యంగా పట్టణ ప్రజలు తమ ఇంటి చెత్తను వీధుల్లో పారివేయకుండా తడి, పొడి చెత్త, ప్రమాదపు చెత్తను వేర్వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్లు శ్రీనివాసయాదవ్, జి.వలిబాషా, మున్సిపల్ వార్డు సభ్యులు గోరంట్ల ఉషా, పోరాళు గోవిందరాజులు, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఆదినారాయణ, వైసిపి వార్డు ఇన్‌ఛార్జి శివ, దివాకర్, ఇస్మాయిల్, శానిటరీ సచివాలయ సిబ్బంది, అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

దళితులపై దాడులను అరికట్టాలి

29న మహాధర్నాను విజయవంతం చేయండి : సిపిఎం

వాల్‌పోస్టర్లను విడుదల చేస్తున్న నాయకులు

ప్రజాశక్తి-పుట్లూరు

దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని కడవకల్లు గ్రామంలో ఉన్న వైఎస్ఆర్ సర్కిల్‌లో కెవిపిఎస్ ఆధ్వర్యంలో 29న విజయవాడలో నిర్వహించనున్న మహాధర్నాకు సంబంధించిన వాల్‌పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 76 ఏళ్లు గడిచినా ఇప్పటికీ దళితులపై దాడులు, అత్యాచారాలు, మానభంగాలు జరుగుతూనే ఉన్నాయన్నారు. రాష్ట్రంలో కూడా దళితులను అత్యంత కిరాతకంగా చంపుతున్నారన్నారు. ముఖ్యంగా కేంద్రంలో నరేంద్రమోడీ అధికారంలోకి వచ్చాక దాడులు మరింత పెరిగాయన్నారు. ఆఖరికి మణిపూర్ ఘటనలపై ప్రధాని నోరు మెదపకపోవడం చూస్తుంటే దళితులపై ఆయనకున్న ప్రేమ అర్థం అవుతుందన్నారు. అంతేగాకుండా దళితులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. దళితులు చనిపోతే శవాన్ని పూడ్చడానికి కూడా ఆరడుగుల నేల ఉండటం లేదంటే రాష్ట్ర ప్రభుత్వం సిగ్గుపడాలన్నారు. ఈనేపథ్యంలో దళితుల హక్కులు, సామాజిక న్యాయం కోసం వ్యవసాయ కార్మిక సంఘం, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఐక్యంగా రాష్ట్రవ్యాప్త ఉద్యమం చేపట్టినట్లు తెలిపారు. ఈ ఉద్యమంలో దళిత, అంబేద్కర్, యువజన, కార్మిక, మహిళా సంఘాలు, డప్పు కళాకారులు, ఉరుములు, కాటికాపర్లు, మేధావులు పెద్దఎత్తునా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం మండల కార్యదర్శి జి.వెంకటచౌదరి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సూరి, కెవిపిఎస్ మండల కార్యదర్శి నాగభూషణం, వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు టి.పెద్దయ్య, భాస్కర్‌రెడ్డి, గుర్రప్ప, ఇస్రాయిల్, ఓబులేసు, బుజ్జి, పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎపిఐఐసి గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలు

అనంతపురం కలెక్టరేట్ : ఎపిఐఐసి కార్పొరేషన్ స్థాపించి 50ఏళ్లు పూర్తయిన సందర్భంగా అనంతపురంలోని ఎపిఐఐసి కార్యాలయంలో మంగళవారం గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎపిఐఐసి జోనల్ మేనేజర్ సువానాసోనీ, డిప్యూటీ జోనల్ మేనేజర్ నాగార్జునరావు, ఎపిఎస్‌పి మేనేజర్ చిన్మయి, అహుడా సెక్రటరీ చిన్నయ్య, ఎడి రాజశేఖర్‌రెడ్డి, ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన పారిశ్రామికవేత్తలు, ఎపిఐఐసి సత్యసాయి జిల్లా జోన్ ఉద్యోగులు పాల్గొన్నారు.

విద్యార్థుల ర్యాలీ

నార్పల : మేరా మిట్టి.. మేర దేశ్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని బాలికల పాఠశాల, బి.పప్పూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ-2 నారపరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాధా, శ్రీదేవి, నాగేష్, పాఠశాలల కమిటీల ఛైర్మన్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రీడల్లో విద్యార్థినుల ప్రతిభ

విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయురాల్లు

ప్రజాశక్తి-గుత్తి

పట్టణంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థినులు క్రీడల్లో ప్రతిభ చాటారు. అనంతపురంలోని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో ఈనెల 25న జిల్లాస్థాయి పాఠశాల క్రీడలు జరిగాయి. గుత్తిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినులు క్రీడల్లో రాణించారు. హ్యాండ్‌బాల్ అండర్ 14 లో 8వ తరగతి చదువుతున్న వర్షిత, అండర్-17లో పదవ తరగతి జయశ్రీ ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. త్వరలో కర్నూలులో జరిగే అండర్ 14 రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో వర్షిత, తెనాలిలో జరిగే అండర్ 17 పోటీల్లో జయశ్రీ తలపడనున్నారు. విద్యార్థినులను పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఉషారాణి, ఫిజికల్ డైరెక్టర్లు సరోజ, శ్యామల, శకుంతల తోపాటు ఉపాధ్యాయులు, తోటి విద్యార్థినులు అభినందించారు.

అవినీతిరహితంగా సంక్షేమ పథకాలు

ఎమ్మెల్యే తనయులు హర్షవర్ధన్‌రెడ్డి, సాయివర్ధన్‌రెడ్డి

మహిళకు కరపత్రం అందజేస్తున్న నాయకులు

ప్రజాశక్తి-పెద్దపప్పూరు

సిఎం జగన్ అధికారంలోకి వచ్చాక సచివాలయం, వాలంటీర్ల వ్యవస్థల ద్వారా అవినీతికి తావు లేకుండా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తనయులు హర్షవర్ధన్‌రెడ్డి, సాయివర్ధన్‌రెడ్డి తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని పెద్ద యక్కలూరు గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకోవడంతోపాటు ప్రభుత్వ పథకాలను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవినీతికి తావు లేకుండా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్న ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందన్నారు. ఎవరికైనా అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందకుంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. అందుకోసమే గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రామిరెడ్డి, వైసిపి కన్వీనర్ అమర్నాథ్‌రెడ్డి, అశ్వర్థ నారాయణస్వామి దేవస్థానం ఛైర్మన్ శ్రీనివాసులురెడ్డి, నాయకులు శంకర్‌రెడ్డి, నాగేందర్‌రెడ్డి, ప్రతాప్‌యాదవ్, కమిటీ సభ్యుడు సూర్యనారాయణ, సింగిల్‌విండో అధ్యక్షులు అమర్నాథ్‌రెడ్డి, రాంబాబు, తురకపల్లి శివారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో మొబైల్ షాపు దగ్ధం

రాయదుర్గం : పట్టణంలోని బళ్లారి రోడ్డు మదీనా షాపింగ్ కాంప్లెక్స్‌లో ఉన్న ఓ మొబైల్ దుకాణంలో మంగళవారం తెల్లవారుజామున విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగి దుకాణంలోని సరుకులు మొత్తం కాలిపోయాయి. తెల్లవారుజామున 4:30 గంటల సమయంలో రూమ్ నుంచి పొగ రావడం గమనించి దుకాణం యజమాని మునీర్‌అహ్మద్‌కు స్థానికులు సమాచారం అందించారు. ఆయన వెంటనే ఫైర్ ఇంజన్‌కు సమాచారం ఇవ్వడంతో అగ్నిమాపక దళం వచ్చి మంటలు అదుపు చేసింది. అయితే దుకాణంలోని మొబైల్ ఫోన్లు, పరికరాలు, ఫర్నీచర్ కాలిపోయి సుమారు రూ.8లక్షలకుపైగా ఆస్తి నష్టం వాటిల్లినట్లు యజమాని మునీర్‌అహ్మద్ వాపోయాడు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని కోరాడు.

జూదరులు అరెస్టు

అనంతపురం క్రైం : స్థానిక మారుతీ నగర్‌లోని ఓ ఇంట్లో పేకాట ఆడుతున్న తొమ్మిది మందిని అరెస్టు చేసి రూ.3,69,300 నగదును స్వాధీనం చేసుకున్నట్లు 4వ పట్టణ సీఐ ప్రతాప్‌రెడ్డి తెలిపారు. కేసు నమోదు చేసుకుని నిందితులను కోర్టుకు హాజరు పరుస్తామని తెలిపారు.

యువతి అదృశ్యం

స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో మంగళవారం కె.గీతిక అనే యువతి అదృశ్యమైంది. త్రీ టౌన్ సీఐ ధరణీకిషోర్ తెలిపిన వివరాల మేరకు. అన్నమయ్య జిల్లా బి.కొత్తకోట గ్రామానికి చెందిన రామకష్ణకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పెద్ద కుమార్తె కాంచన స్థానిక జెఎన్‌టియులో బీటెక్ చదువుతోంది. రెండో కుమార్తె గీతిక స్థానిక ఆలమూరు రోడ్డులో ఉన్న శ్రీకృష్ణదేవరాయ అగ్రికల్చర్ కాలేజీలో బీఎస్సీ రెండవ సంవత్సరం చదువుతోంది. ఈనెల 22న సొంతూరుకి వెళ్లిన అక్కాచెల్లెళ్లు 25న అనంతపురం వచ్చారు. కాంచన ఆటోలో జెఎన్‌టియుకు వెళ్లగా గీతిక ఆలమూరు వెళ్లే బస్సు కోసం ప్లాట్ ఫాంపై వేచి ఉంది. అయితే సాయంత్రం 7.30 గంటల సమయంలో తండ్రి రామకృష్ణ ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ వచ్చింది. కళాశాలకు ఫోన్ చేయగా రాలేదని చెప్పడంతో త్రీ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

భారీగా మృతిచెందిన చేపలు

విష ప్రయోగంపై అనుమానం

మృతిచెందిన చేపలు

గార్లదిన్నె : మండల పరిధిలోని జంబులదిన్నె గ్రామానికి చెందిన చేపల చెరువులో దాదాపు వెయ్యి కిలోల చేపలు మృత్యువాత పడ్డాయి. విష ప్రయోగం జరగడం వల్లే చేపలు చనిపోయాయని చేపల చెరువు సంఘం అధ్యక్షులు బోయ నాగప్ప ఆరోపించారు. ఈ సందర్భంగా ప్రజాశక్తితో ఆయన మాట్లాడుతూ చేపలను పట్టే ఒకరోజు ముందు చుట్టు పక్కల గుంతల్లోకి చేపలను వదులుతారు. ఇందులో భాగంగానే సోమవారం చెరువులోని చుట్టుపక్కల గుంతల్లోకి చేపలను వదిలారు. మంగళవారం చేపలను పట్టేందుకు వెళ్లగా చేపలన్నీ చనిపోయినట్లు గుర్తించారు. అయితే అనుమానం వచ్చి మిగతా గుంతల్లో పరిశీలించగా అన్నీ బాగానే ఉన్నాయన్నారు. దీంతో తాము ఈ గుంతలో విష ప్రయోగం జరగడం వల్లే చేపలు చనిపోయినట్లు నిర్ధారించుకున్నామన్నారు. దీనిపై సోషల్ మీడియాలో వైరల్ కావడంతో స్పందించిన పోలీసులు చేపల చెరువును పరిశీలించి సంఘం సభ్యులతో చర్చించారు. మురికినీరు తాగి చేపలు చనిపోయాయా.. విష ప్రయోగం జరిగిందా.. అనే దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

వైఎస్ఆర్ బీమా సాయం అందజేత

ఉరవకొండ : విడపనకల్ మండల కేంద్రంలో ఇటీవల మృతిచెందిన వ్యక్తి భార్య గౌరమ్మకు మంగళవారం వైఎస్ఆర్ బీమా తక్షణ సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ బాషా, వెల్ఫేర్ అసిస్టెంట్ సౌమ్య, సచివాలయ కన్వీనర్ దేశాయి సిద్ధార్థ, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు సుంకన్న, పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ గిరిబాబు, వాలంటీర్లు తదితరులు ఉన్నారు.

విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు

గుత్తి : విధులు పట్ల ఉద్యోగులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు చేపడతామని మున్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాసులు హెచ్చరించారు. ఈమేరకు రీసర్వే కార్యక్రమాన్ని నిర్ణీతకాలంలో పూర్తి చేయని సచివాలయ పరిపాలన కార్యదర్శులు ఎ.మమత, వెంకటకృష్ణ, కౌశిక్, కె.కామాక్షమ్మ, వినయ్‌కుమార్‌కు కమిషనర్ మంగళవారం మెమోలు జారీ చేశారు. అలాగే 2వ సచివాలయ కార్యదర్శి రెడ్డప్ప విధులకు గైహాజరు కావడంతో షోకాజ్ నోటీసు ఇచ్చారు. అనంతరం మున్సిపల్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రీసర్వే కార్యక్రమాన్ని ప్రోగ్రెస్ ను నిర్ణీత కాలంలో పూర్తి చేయాలన్నారు. సమయపాలన పాటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. లేనిపక్షంలో చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయాల అధికారి ఇమామ్ హుస్సేన్, ఆర్ఓ వెంకటరెడ్డి పాల్గొన్నారు.

డ్రిప్ ఇరిగేషన్‌పై రైతులకు అవగాహన

నార్పల : మండల పరిధిలోని నడిమిదొడ్డిలో రైతు నారాయణస్వామి తోటలో డ్రిప్ ఇరిగేషన్‌తోపాటు యాజమాన్య పద్ధతులపై ఏపీఎంఐపీ ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎపిడి ఫజలున్నీసాబేగం డ్రిప్ ద్వారా ఎరువులు వెంచురీ పద్ధతిలో మొక్కకు ఏవిధంగా.. ఏ మోతాదులో వేయాలలో వివరించారు. అలాగే అరటి, చీనీ, కూరగాయల పంటలకు వచ్చే చీడపీడల నివారణకు సలహాలు, సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జైన్ ఇసిఒ అవినాష్, జైన్ ఎఫ్‌సిఒ ఓబులేసు, నడిమిదొడ్డి గ్రామ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

హెచ్చెల్సీకి మరమ్మతులు

పుట్లూరు : త్వరలో మండలంలోని సుబ్బరాయసాగర్ డ్యాంకు నీరు విడుదల చేయనున్న నేపథ్యంలో ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి చొరవతో హెచ్‌ఎల్‌సికి మరమ్మతులు చేపట్టారు. కాలువ పలుచోట్ల దెబ్బతినడంతో మంగళవారం హిటాచీ సాయంతో ఎంపిపి భూమిరెడ్డి రాఘవరెడ్డి దగ్గర ఉండి పనులు చేయించారు. ఈ కాలువ ద్వారా డ్యామ్‌లోనికి నీరు వస్తే పుట్లూరు, కోమటికుంట్ల, గరుగు చింతలపల్లి చెరువులతోపాటు చుట్టుపక్కల గ్రామాల్లో భూగర్భజలాలు పెరుగుతాయన్నారు.

డాక్టర్ అర్చనాదేవికి జాతీయ స్థాయి బహుమతి

డాక్టర్ అర్చనాదేవిని అభినందిస్తున్న వైద్య కళాశాల సిబ్బంది

అనంతపురం : ప్రభుత్వ వైద్య కళాశాలలోని శరీర ధర్మశాస్త్రం (ఫిజియాలజీ) విభాగంలో ద్వితీయ సంవత్సరం పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్య విద్యను అభ్యసిస్తున్న డాక్టర్ కె.అర్చనాదేవికి జాతీయ స్థాయిలో ప్రథమ బహుమతి లభించింది. ఈమేరకు గోవాలో జరిగిన నేషనల్ ఫిజియాలజీ కాన్ఫరెన్స్‌లో పోస్టర్ ప్రజెంటేషన్‌లో బహుమతి అందుకుంది. ఈ సందర్భంగా స్థానిక కళాశాలలో ఫిజియాలజీ ప్రధాన విభాగాధిపతి డాక్టర్ సరళ ఆధ్వర్యంలో అర్చనాదేవిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీదేవి, వైస్ ప్రిన్సిపాల్ బి.ఆర్.శ్యాంప్రసాద్, ఫిజియాలజీ హెచ్ఒడి సరళ, అసోసియేట్ ప్రొఫెసర్లు రాధిక, ఇందిరా, శ్రావ్య కీర్తి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఆదిరెడ్డి పరదేశీనాయుడు, పోస్ట్ గ్రాడ్యుయేట్ డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

కూలిన ఇనుప కల్వర్టు

ప్రజాశక్తి-బొమ్మనహాల్

హెచ్‌ఎల్‌సి కాలువపై నిర్మించిన ఇనుప కల్వర్టు మంగళవారం ఉదయం కూలిపోయింది. మండలంలోని దర్గాహొన్నూరు, యాసాపురంకు వెళ్లే ప్రధాన కాలువపై ప్రభుత్వం దీనిని నిర్మించింది. మూడు సంవత్సరాల క్రితం కూలిపోయిన ఈ కల్వర్టును ఆయా గ్రామస్తులు చందాలు వేసుకుని మళ్లీ పునర్ నిర్మించారు. మళ్లీ ఈ వంతెను కూలిపోయింది. దీంతో దర్గాహొన్నూరు, యాసాపురం గ్రామాలకు వెళ్లే రాకపోకలు నిలిచిపోయాయి. ప్రభుత్వం స్పందించి కల్వర్టును పూర్తి స్థాయిలో నిర్మించాలని సమీప గ్రామస్తులు కోరుతున్నారు.

ప్రభుత్వానికి రోజుల దగ్గర పడ్డాయి

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ ప్రతిపక్ష పార్టీ నేతలపై అక్రమ కేసులు బనాయిస్తూ హింసలకు గురి చేస్తున్న వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని టిడిపి అనంతపురం అర్బన్ నియోజకవర్గం పరిశీలకులు రమణారెడ్డి తెలిపారు. 'బాబుకు తోడుగా నియంతపై పోరాటం'కు మద్దతుగా మేము సైతం అంటూ టిడిపి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మంగళవారం 14వ రోజుకు చేరుకున్నాయి. దీక్ష శిబిరాన్ని సందర్శించి పలువురు డాక్టర్లు, లాయర్లు, ప్రొఫెసర్లు, మద్దతు పలికారు. సాయంత్రం దీక్షలో పాల్గొన్న నాయీ బ్రాహ్మణ సంఘం నాయకులకు మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు నిమ్మరసం ఇచ్చి దీక్షలు విరమింపజేశారు. కడియాల కొండన్న, ఆత్మకూరు ఆనంద, రాజు, హరికృష్ణ, ఆదినారాయణ, రామకృష్ణ, నాగరాజు, మల్లికార్జున, లక్ష్మీనారాయణ, రామచంద్ర, సురేంద్ర, రాము, బాలయ్య, గోవిందు తదితరులు దీక్ష చేశారు. సంఘీభావంగా టిడిపి సీనియర్ నాయకులు ఆలం నరసానాయుడు, సరిపూటి సూర్యనారాయణ, బాంబే డయింగ్ నాగన్న, ఎస్కేయు మాజీ రిజిస్ట్రార్ నారాయణ, మాజీ అసిస్టెంట్ రిజిస్ట్రార్ లెక్కల లింగమయ్య, తలారి ఆదినారాయణ, సరిపూటి రమణ, నారాయణ స్వామి యాదవ్, నటేష్ చౌదరి, మాజీ గాండ్ల కార్పొరేషన్ చైర్మన్ విశాలాక్షి, రాజారావు, పత్తిపాటి హిమబిందు, బుజ్జి, అలివేలమ్మ హాజరయ్యారు.

శింగనమల : చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ మండలంలో టిడిపి నాయకులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మంగళవారం కూడా కొనసాగాయి. ఈ సందర్భంగా తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు మాట్లాడుతూ టిడిపికి ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకే సిఎం జగన్ అక్రమ అరెస్టులకు పాల్పడుతున్నారన్నారు. జగన్ ఎన్ని కుట్రలు చేసినా చంద్రబాబు జైలు నుంచి బయటకు రావడంతోపాటు వచ్చే ఎన్నికల్లో భారీ సీట్లతో గెలిచి సిఎం అవుతారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వెంకటేష్, గంగాధర్, కుళ్లాయప్ప, ఆదినారాయణ, బండి పరశురాం, వెంకటప్ప, బెస్త నారాయణస్వామి, లోలూరు చౌదరి, నాగేశ్వర్‌రెడ్డి, మహమ్మద్‌గౌస్, దేరంగుల శంకరయ్య, సావిత్రమ్మ, సూర్యనారాయణ, భాస్కర్, దండు ప్రకాష్, బండి వెంకటనారాయణ, సుధాకర్‌నాయుడు, కుమార్, వెంకటరమణ, తిప్పన్న, శివరామకృష్ణ, అట్లే సీనా, సుబ్బరాయుడు, వెంకటప్ప, కాయల సురేష్ యాదవ్, రంగస్వామి, ప్రసాద్‌నాయక్, దాసరి వెంకటరమణ, వెంకటేష్, జంగంశెట్టి నవీన్, మల్లికార్జున, పవన్, దైవవత్యం, మొండెం ఎర్రిస్వామి, శంకర్‌నారాయణ,

నార్పలలో మాట్లాడుతున్న ఆలం నరసానాయుడు

దీక్షల్లో టిడిపి నాయకులు

అనంతపురంలో దీక్షలను విరమింపజేస్తున్న మాజీమంత్రి కాలవ శ్రీనివాసులు

తదితరులు పాల్గొన్నారు.

రాయదుర్గం : చంద్రబాబు అక్రమ అరెస్టు, రిమాండ్‌కు నిరసనగా మంగళవారం రాయదుర్గం టిడిపి కార్యాలయ ఆవరణలో తెలుగునాడు ట్రేడ్ యూనియన్ కమిటీ ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్ష నిర్వహించారు. దీక్షకు రాయదుర్గం పట్టణ ఆటో యూనియన్ సంఘీభావం తెలిపింది. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షుడు మల్లేషి, టిఎన్‌టియుసి నియోజకవర్గ అధ్యక్షుడు వెంకటేశులు, కౌన్సిలర్ ప్రశాంతి, క్లస్టర్ ఇన్‌ఛార్జి కాలవ సన్నన్న, పురుషోత్తం, ఇనాయత్‌బాషా, తిప్పేస్వామి, అంజి, వెంకటేశులు, వేణు, తిప్పస్వామి, ఎస్సీ సెల్ మల్లి, శీనా, మైనార్టీ సెల్ గఫూర్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఉరవకొండ : చంద్రబాబు అరెస్టుకు నిరసనగా ఉరవకొండలో టిడిపి నాయకులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా నియోజకవర్గానికి చెందిన టిడిపి అనుబంధ వాల్మీకి సంఘం నాయకులు మంగళవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు వైసిపి ప్రభుత్వానికి ఓటుతోనే బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి అబ్జర్వర్ బత్తల వెంకటరమణ, మాజీ మండల అధ్యక్షులు ప్రతాప్‌నాయుడు, సుంకరత్నమ్మ, బ్రహ్మయ్య, నాయకులు రేగాటి నాగరాజు, మాజీ సర్పంచి గోవిందు, రాజ్‌గోపాల్, బీడీ చిన్న మారయ్య, మలోబులు, మురళి, పురుషోత్తం, శ్రీధర్‌చౌదరి, విజయభాస్కర్, రామాంజనేయులు, నాయకులు పాల్గొన్నారు.

నార్పల : మండల కేంద్రంలో చంద్రబాబుకు తోడుగా చేపట్టిన రిలేదీక్షలు మంగళవారానికి 18వరోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా టిడిపి జిల్లా నాయకులు ఆలం వెంకట నరసానాయుడు మాట్లాడుతూ త్వరలోనే చంద్రబాబు మచ్చలేని నాయకుడిగా బయటకు వస్తారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి సుదర్శన్‌నాయుడు, క్లస్టర్ ఇన్‌ఛార్జి శివశంకర్‌రెడ్డి, సర్పంచి ఓబులాపురం శ్రీనా, పిట్టు రంగారెడ్డి, కన్వీనర్ ఎర్రినాగప్ప, యూనిట్ ఇన్‌ఛార్జులు ఆదినారాయణరెడ్డి, రామాంజనేయులు, రామాంజనేయులు, శ్రీనివాస్‌రెడ్డి, రవీంద్ర, నరసింహ, రవినాయుడు, మాజీ ఎంపీటీసీలు రాఘవనాయుడు, రాజన్న, సాలెహ్, వేణు, చంద్రబాబు, లక్ష్మీనాయుడు, క్లస్టర్ ఇన్‌ఛార్జిలు లక్ష్మీ నారాయణ, తలారి కుళ్లాయప్ప, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నూతనంగా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన అన్బురాజన్‌కు బొకే అందజేసి సన్మానిస్తున్న ఎడిసిసి బ్యాంకు చైర్‌పర్సన్ లిఖిత, మాజీ చైర్‌పర్సన్ పామిడి వీరాంజనేయులు

గృహ నిర్మాణాలకు కోసం దరఖాస్తు చేసుకోండి

పుట్లూరు : నవరత్నాల్లో భాగంగా అర్హులైన పేదలకు గృహ నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకోవాలని ఎంపిడిఒ యోగానందరెడ్డి సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, గ్రామ రెవెన్యూ అధికారులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటిలోపు ఎవరికైనా ఇల్లు కావాలనుకునే వారు ఆయా సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికలు కారణంగా గృహాల మంజూరు కాస్త ఆలస్యమైందని, ప్రస్తుతం నెలరోజుల్లో గృహాలు మంజూరు అవుతాయన్నారు. కావున ఇంటి స్థలం ఉండి ఇల్లు లేని వారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇఒఆర్‌డి ఆనంద్‌ప్రసాద్, హౌసింగ్ అసిస్టెంట్ ఇంజినీర్ లోకేష్‌కుమార్, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ క్రిష్టప్ప, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

సిఎం జగన్ చిత్రపటానికి పాలభిషేకం

రాయదుర్గం : బేడ బుడగ జంగం వారికి ఎస్సీ సర్టిఫికెట్లు మంజూరు చేసేందుకు అసెంబ్లీలో తీర్మానం చేయడాన్ని హర్షిస్తూ మంగళవారం రాయదుర్గం బేడ బుడగ జంగం సంఘం ఆధ్వర్యంలో సిఎం జగన్, సంఘం అధ్యక్షులు ఎలమర్తి మధు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల ధ్రువీకరణ పత్రం లేక పిల్లలు చదువులకు దూరం అవుతున్నారన్నారు. అంతేగాకుండా ప్రభుత్వం నుంచి వచ్చే ఎన్నో సంక్షేమ పథకాలు అందక సరైన జీవన ఉపాధి లేకుండా పోతోందన్నారు. ఈ విషయాన్ని గుర్తించి తమకు షెడ్యూల్ కులాల్లో చేర్చి ఎస్సీ సర్టిఫికెట్ మంజూరు చేయాలంటూ బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి అధ్యక్షులు ఎలమర్తి మధు నాయకత్వంలో ప్రముఖ న్యాయవాది జేసీ శర్మ కమిషన్ నివేదికను సమర్పించినట్లు తెలిపారు. నివేదిక ఆధారంగా సిఎం జగన్ అసంబ్లీ సమావేశంలో బిల్లు తీర్మానం చేయడం సంతోషించదగ్గ విషయమన్నారు. ఇందుకు సిఎం జగన్, విప్ కాపు రామచంద్రారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

మత సామరస్యంపై అవగాహన

నార్పల : మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం వివిధ మతాలకు చెందిన మతపెద్దలతో మత సమరస్య అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఒకరి మతభావాలను మరొకరు గౌరవించాలన్నారు. అదేవిధంగా ఇటీవల జరిగిన మొహర్రం, బక్రీదు, ఈస్టర్, వినాయక చవితి పండుగలను ఎలాంటి ఇబ్బందులు లేకుండా కలిసిమెలిసి చేసుకోవడం అభినందనీయమన్నారు.

పరిటాల సునీతకు పరామర్శ

శింగనమల : మాజీమంత్రి పరిటాల సునీతను మండల టిడిపి నాయకులు మంగళవారం పరామర్శించారు. చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్న పరిటాల సునీతను ఉదయం పోలీసులు అరెస్టు చేసి ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రి నుంచి ఇంటి చేరిన సునీతను టిడిపి అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి, మార్కెట్ యార్డు మాజీ డైరెక్టర్ మాసూల చంద్రమోహన్, చంద్రాయుడు, బీసీ సెల్ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి కొయ్యగూర పెద్దన్న, తదితరులు పరామర్శించారు.

ఉచిత కంటి పరీక్షలు

అనంతపురం : స్మార్ట్ లివింగ్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం కోర్టు రోడ్డులోని శ్రీచైతన్య పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు ఈ సందర్భంగా ఏజిఎం సుబ్బారెడ్డి మాట్లాడుతూ కంటి జబ్బులు ఎక్కువగా సెల్ ఫోన్ వాడటం, టీవీలు చూడటమే కారణమన్నారు. నేటితరం విద్యార్థులు స్మార్ట్‌ఫోన్లను ఎక్కువగా చూస్తున్న నేపథ్యంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పర్యవేక్షణ ఎంతో అవసరమన్నారు. ఇలాంటి వాటికి విద్యార్థులను దూరంగా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తబస్సుం, వైస్ ప్రిన్సిపాల్ బాలకృష్ణ, కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, ఎఒ గోపాల్, ప్రేమ్‌కార్డ్స్ ఆప్టికల్స్ యజమాని వెంకటేశ్వర్‌రెడ్డి, కంటి వైద్య నిపుణుడు మణికంఠ, ల్యాబ్ నిర్వాహకుడు గౌతమ్, డీన్‌లు సిరాజుద్దీన్, అప్పలనాయుడు, మహేష్, ప్రైమరీ, ప్రీ ప్రైమరీ ఇన్‌ఛార్జి నీరజ, భారతి, తేజస్విని, తదితరులు పాల్గొన్నారు.

టిడిపి కాగడాల ప్రదర్శనకు అనుమతి లేదు

అనంతపురం క్రైం : జిల్లాకేంద్రంలో బుధవారం టిడిపి చేపట్టనున్న కాగడాల ప్రదర్శనకు అనుమతి లేదని డీఎస్పీ ప్రసాదరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలతోపాటు అంబులెన్స్, ఫైరింజన్ వంటి అత్యవసర సేవలను దృష్టిలో ఉంచుకుని కాగడాల ప్రదర్శనకు అనుమతి ఇవ్వడం లేదన్నారు. అంతేకాకుండా 30 పోలీసు యాక్ట్ అమల్లో ఉన్న కారణంగా పోలీసుల అనుమతి లేకుండా ఎలాంటి ర్యాలీలు, ధర్నాలు చేపట్టరాదన్నారు.

అధికారులు లేని సమావేశం ఎందుకు..?

ప్రజాశక్తి-రాయదుర్గం రూరల్

సమస్యల పరిష్కారానికి నిర్వహించే సమావేశానికి ముఖ్యమైన అధికారులు రాకుంటే ఎందుకు సమావేశాలు నిర్వహిస్తున్నారని వైసిపి సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి విద్యావతి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశానికి ఎంపిడిఒ కొండయ్య, తహశీల్దార్ మారుతి, వైస్ ఎంపిపి శాంతిబాయిలు హాజరయ్యారు. ముందుగా వ్యవసాయ అధికారి మహేంద్ర తన శాఖకు సంబంధించి వివరాలు తెలియజేస్తుండగా కో ఆప్షన్ సభ్యుడు దిలావర్ జోక్యం చేసుకుని వివిధ శాఖలకు చెందిన అధికారులు రాకపోతే ఇక సమావేశాలు ఎందుకని ప్రశ్నించారు. సమస్యల పరిష్కారానికి నిర్వహించే సర్వసభ్య సమావేశాలకు కూడా ప్రధాన శాఖలకు చెందిన అధికారులు

ఖాళీగా ఉన్న కుర్చీలు

వైసిపి ప్రజాప్రతినిధుల వాకౌట్

అధికారులను నిలదీస్తున్న వైసిపి నాయకులు

హాజరు కాకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ వైసిపి ప్రజాప్రతినిధులు ఏకాభిప్రాయంతో వాకౌట్ చేశారు. వాకౌట్ చేసిన వారిలో కొంతానపల్లి, రేకులకుంట సర్పంచులు విశ్వనాథ్‌రెడ్డి, ఎర్రిస్వామిరెడ్డి, ఎంపీటీసీలు అరుణ్‌కుమార్, సురేష్, రాజు, శివప్పతో కలిసి కో ఆప్షన్ సభ్యుడు దిలావర్ ఉన్నారు. ఇంతలోనే విషయం తెలుసుకున్న ఎంఇఒలు నాగమణి, వెంకటరమేష్, పంచాయత్ రాజ్ ఎఇ మునిస్వామి, ట్రాన్స్‌కో ఎఇ బాలచంద్ర హడావుడిగా కార్యాలయానికి చేరుకున్నారు.